నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

మంగళవారం 21 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 21, 2023 | MEDAK | పేజీలు PAGES : 12



చల్మెడలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

## 10 హెచ్‌పీ మోటర్లు పెడితే..

లోపలి పేజీల్లో..

# బోర్లు గోవిందా..!



- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు
- ఒక్కో రైతుపై రూ.లక్ష వరకు అదనపు భారం
- బతుకులు ఆగం చేస్తున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు
- మెదక్ జిల్లా రైతుల ఆగ్రహం

### భూగర్భ జలాలు అడుగంటుతాయి

వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలని, 10 హెచ్‌పీ మోటర్లతో మూడు గంటల్లో మూడెకరాలు పారుతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సి వస్తే భూములన్నీ బీళ్లుగా మారడం ఖాయమని వాపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయానికి 24గంటల కరెంటు సరఫరా చేయడంతో సంతోషంగా రెండు పంటలు సాగు చేస్తుంటే, కొందరి కన్నుగిట్టి నోటికొచ్చినట్లు మాట్లాడుతూ గందరగోళం సృష్టిస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌కు అవకాశమిస్తే కరెంటు కష్టాలతో పాటు రైతు ఆత్మహత్యలు తప్పవని జిల్లా రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నది.

– మెదక్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)

## కాంగ్రెస్ అంటేనే

# కరెంట్ కష్టాలు

### బీఆర్ఎస్‌తోనే 24 గంటల కరెంట్

12

'చేను తెల్వది.. చెల్క తెల్వది, నాగలి తెల్వది.. కర్రు తెల్వని మైనంపల్లి రోహిత్‌కు బతుకమ్మ అంటే కూడా తెల్వది. తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మ అంటే మా ఆడపడుచులు ఆడే ఆట.. మహిళలు ఆరాధించే గొప్ప పండుగ. బతుకమ్మ ఆడితే రోహిత్ విమర్శించడం మంచి పద్ధతి కాదు. కాంగ్రెస్ అంటేనే కరెంట్ కష్టాలు.. మోటర్లు, మీటర్లు కాలిపోవుడే.. సంక్షేమం గురించి ఏం తెలుసని మైనంపల్లి రోహిత్‌కు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చల్మెడ గ్రామ వేదికగా వార్నింగ్ ఇచ్చారు.' సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట మండలంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్ తీరును ఆమె ఎండగట్టారు.

-నిజాంపేట, నవంబర్ 20

- ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు
- మైనంపల్లి మెదక్‌కు ఏం చేసిండు?
- మైనంపల్లి నాడు నై తెలంగాణ అన్నడు
- రైతుబీమా తరహాలో ఇంటింటికీ కేసీఆర్ బీమా
- పేదలకు సన్నబియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలి
- మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



నువ్వే గెలుస్తావని పాంబండలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని దీవిస్తున్న తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మన్నె నర్సింహులు

## అభివృద్ధికి కట్టుబడిన

# బీఆర్ఎస్‌నే గెలిపించాలి

అభివృద్ధికి కట్టుబడిన బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం శివ్వంపేట మండలంలోని పోతులబొగుడ, పాంబండ, శంకర్‌తండా, థౌర్యతండా, ఉసిరికపల్లి, భీమ్లతండా, సీతారాంతండా, రత్నాపూర్, కొత్తపేట, అల్లీపూర్, రూప్లతండా, లింగోజిగూడ, పిల్లుట్ల గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వారు ముమ్మరంగా ప్రచారం చేశారు. నిండు మనసుతో దీవిస్తున్నా.. తల్లీ నువ్వే గెలుస్తావమ్మా.. అని సునీతారెడ్డిని తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మన్నె నర్సింలు ఆశీర్వదించారు.

– శివ్వంపేట, నవంబర్ 20

### సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి
- నువ్వే గెలుస్తవు తల్లీ: తొలి దశ తెలంగాణ ఉద్యమకారుడు మన్నె నర్సింహులు
- శివ్వంపేట మండలంలో ఎన్నికల ప్రచారం

12

# ఆలోచించి ఓటేయండి

3

### కాంగ్రెస్, బీజేపీలతో ఒరిగేదేమీ లేదు

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి
- రైతును రాజు చేసి ఘనత కేసీఆర్‌దే
- అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్
- బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



అల్లాదుర్గం మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్